ఘనంగా బాలల దినోత్సవం


బోధన్‌లోని ఇందూర్ ప్రైమరీ పాఠశాలలో వివిధ వేషధారణల్లో విద్యార్థులు


ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

- ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు
- నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు, టీచర్లు

సాక్షి నెట్‌వర్క్ : ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో గురువారం భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలు బడుల్లో స్వయంపాలన సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు హెచ్‌ఎంలు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పలు పాఠశాలల్లో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను డీఈవో అశోక్ పరిశీలించి, హర్షం వ్యక్తం చేశారు. నవీపేటలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. ఈసందర్భంగా హెడ్‌బాయ్, హెడ్ గర్ల్ లను ఓట్లేసి ఎన్నుకున్నారు. బోధన్‌లోని ఇందూర్ ప్రైమరీ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు చేసిన వంటకాలను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు రుచి చూసి అభినందించారు. బాల్కొండ మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నెహ్రూ, సాగునీటి రంగం నిపుణుడు విద్యాసాగర్ రావు జయంతి సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో నెహ్రూ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెహ్రూ చిత్రపటం, విగ్రహాలకు వారు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ.. నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు.


పాలెం ప్రభుత్వ పాఠశాలలో..


కమ్మర్‌పల్లిలోని మిసిమి స్కూల్‌లో..


కోటగిరి మండల కేంద్రంలో..




రాకాసీపేట బడిలో పాఠాలు చెబుతున్న విద్యార్థిని.. మాక్లూర్‌లోని శ్రీచంద్ర టెక్నో స్కూల్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు.. బాల్కొండలోని కృష్ణవేణి స్కూల్‌లో..



నందిపేటలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. బోధన్ పట్టణంలో..


భీమ్‌గల్ మండల కేంద్రంలో..


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కార్యాలయంలో..


కుకునూర్ హైస్కూలులో..


డొంకేశ్వర్‌లో..


సాటాపూర్‌లోని పాఠశాలలో..



ఆర్మూర్‌లోని జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో..


జానకంపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తున్న డీఈవో

క్లుప్తంగా

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఆర్మూర్‌టౌన్: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ రమేష్ అన్నారు. మామిడిపల్లి చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం, ఆర్మూర్ ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ సీట్‌బెల్ట్‌డే సందర్భంగా వాహదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్సై రఘునాథ్, లయన్స్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్ సభ్యులు నర్సింహారెడ్డి, తిరుపతి విజయానంద్ సురేందర్ తదిరులు పాల్గొన్నారు.

సన్ ఫ్లవర్ విత్తనాల పంపిణీ



రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలిలో గురువారం రైతులకు సన్ ఫ్లవర్ విత్తనాలను మండల వ్యవసాయాధికారి నిషిత పంపిణీ చేశారు. జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా సరఫరా చేసిన మినీ కిట్‌లను రైతులకు అందజేశారు. మార్కెట్‌కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు, మాజీ ఎంపీపీ పుప్పాల శంకర్, వ్యవసాయ విస్తీర్ణాధికారి శంకర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ధాన్యం సేకరణలో జాప్యం పట్ల రైస్‌మిల్‌కు వెళ్లి మిల్లర్లతో మాట్లాడారు. త్వరితగతిన ధాన్యం సేకరించాలని సూచించారు. తహసీల్దార్ గంగాధర్, ఏవో రాజు, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, విండో చైర్మన్ సిద్ధూ ఉన్నారు.

ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలి



రుద్రూర్: ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని రుద్రూర్‌లోని మోడల్ స్కూల్ అధ్యాపకులు కోరారు. ఈమేరకు వారు గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రిన్సిపాల్ సతీష్, చెన్నప్ప, బలరాం, చంద్రశేఖర్, పెరోజ్, రఘు, అనిల్, జ్యోతి పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి



ఎడపల్లి(బోధన్): రూర్బన్ పథకం నిధులతో మండలంలోని జానకంపేట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆవరణలో నిర్మిస్తున్న కల్యాణ మండపం పనులను వేగవంతం చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. అసంపూర్తి పనులకు తగినన్ని నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈమేరకు గురువారం ఆయన నిర్మాణ పనులు పరిశీలించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, నాయకులు శ్రీనివాస్, రామ్మోహన్, మల్కారెడ్డి, రజితయాదవ్, ఎల్లయ్య యాదవ్, గంగాప్రసాద్, విజయ్‌గౌడ్ ఉన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



వర్ని: మండల కేంద్రంలో గురువారం ఏబీవీపీ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. బాసర ట్రిబుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్యపై నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులపై కళాశాల సిబ్బంది దాడి చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, దాడి ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ప్రవీణ్ పవన్, హర్ష, ఈశ్వర్, అనిల్, ఆకాష్ పాల్గొన్నారు.

బీజేపీ మండల సమావేశం



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో గురువారం పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సీ అనిల్ పాల్గొని, మాట్లాడారు. బీజేపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఓజేటీతో ఎన్నో ప్రయోజనాలు



మోర్తాడ్: విద్యార్థి దశలోనే ఆన్ జాబ్ ట్రైనింగ్(ఓజేటీ) వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవికుమార్ అన్నారు. మోర్తాడ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఓజేటీలో భాగంగా గురువారం పౌర సరఫరాల శాఖ గోదాంను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐఈవో విద్యార్థులతో మాట్లాడారు. ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముగిసిన మండలస్థాయి క్రీడలు



వేల్పూర్: మండలంలోని మోతెలో నిర్వహించిన మండలస్థాయి క్రీడలు గురువారం ముగిశాయి. పోటీల్లో వేల్పూర్ విద్యార్థులు తొమ్మిది బహుమతులు గెలుచుకొని ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారు. తహసీల్దార్ సంతోష్, ఎంఈవో రేణుక, ఎంపీడీవో బాలకిషన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. గణేష్, రాజన్న, దేవానందం, రాజేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయండి

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బూత్‌ల వారీగా బీజేపీ సంస్థాగత ఎన్నికలను ఈ నెల 25లోపు పూర్తి చేయాలని పార్టీ నాయకుడు కంచెట్టి గంగాధర్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పార్టీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలాధ్యక్షుడు పోతుగంటి సురేందర్, ప్రధాన కార్యదర్శి మురళీ, నాయకులు ఆరె గంగాధర్, సాగర్, మహేందర్‌గౌడ్ ఉన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నూత్‌పల్లి గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు గురువారం ఉద్యాన శాఖ, ప్రీయూనిక్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పంట సాగు వల్ల రైతులకు కలిగే లాభాలను, సాగులో మెలకువలు, సస్యరక్షణ చర్యలు, నీటి యాజమాన్యం గురించి తెలిపారు. అధికారిణి సంధ్యారాణి, క్లస్టర్ ఆఫీసర్ నిఖిల్, కంపెనీ మేనేజర్ రోహిత్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

కోటగిరి(రుద్రూర్): రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దోమలెడ్గి గ్రామంలో అన్నబహుసాతే విగ్రహం ఏర్పాటు కోసం అందరు సహకరించాలన్నారు. నాయకులు పోచిరాం, మారుతి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే తనిఖీ

బోధన్‌రూరల్: మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామంలో సమగ్ర సర్వేను గురువారం మండల ప్రత్యేకాధికారి, డిస్ట్రిక్ ఆడిట్ ఆఫీసర్ విజయ్ కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లు సర్వేను పారదర్శకంగా తప్పులు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఎంపీడీవో బాల గంగాధర్, ఎంపీవో మధుకర్, ఏపీవో హేమలత, జీపీ అధికారులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల నిరసన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో డాక్యుమెంట్ రైటర్ల నిరసన గురువారం మూడోరోజు కొనసాగింది. ఈసందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని డాక్యుమెంట్ రైటర్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

గ్రామస్తుల ఆందోళన

బోధన్‌రూరల్: మండలంలోని సిద్దాపూర్, కల్దుర్కి గ్రామస్తులు తామ గ్రామాల నుంచి ఇసుక రవాణాపై ఆందోళన నిర్వహించారు. ఇసుక వాహనాల రాకపోకలతో పైప్‌లైన్లు ధ్వంసం అవుతున్నాయని గ్రామస్తులు ట్రాక్టర్లను నిలిపి వేశారు. పోలీసులు ఘటనాస్థలికి వచ్చి ప్రజలను సముదాయించారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీపై కేసు నమోదు

బోధన్‌రూరల్: మండలంలోని ఊట్‌పల్లిలో 2, అమ్దాపూర్‌లో 1, బర్దీపూర్‌లో 2 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీపై కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్సై మచ్చేందర్‌రెడ్డి తెలిపారు. బోధన్ రూరల్ ట్రాన్స్‌కో ఏఈ మారుతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లింబాద్రిగుట్టపై సౌకర్యాల ఏర్పాటుకు కృషి

మోర్తాడ్: లింబాద్రి గుట్టపై రాబోయే రోజుల్లో భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గుట్టపై భక్తులకు సౌకర్యాలు లేవని కొందరు బీఆర్‌ఎస్ నాయకులు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి ఏమి చేయని అసమర్థ ప్రభుత్వం మీద అని మండిపడ్డారు. బొదిరె స్వామి, కుంట రమేష్, అనంతరావు, వాకా మహేష్, అవినాష్, కల్పన, విక్రమ్, రా ములు, సురేష్, శివ, సునీల్, మనోజ్, సేవాలాల్, శ్రీను, దినేష్, నవీన్, జుబే ర్, నర్సయ్య, కలీం, అజార్, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

మోర్తాడ్: మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం బా లల దినోత్సవం సందర్భంగా సేవ్‌లైఫ్ ఫౌండేషన్ ఆర్మూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు సాయి శ్రీనివాస్, నిఖిల్, రాజేష్, శ్రీకర్, హెచ్‌ఎం, టీచర్లు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి



నిజామాబాద్ అర్బన్ : వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ జేఏసీ, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను అరికట్టేలా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. నాయకులు శేఖర్, నాగరాజు, అలుక కిషన్, అమృత్‌కుమార్, రమణారెడ్డి, ప్రశాంత్, మోహన్‌రెడ్డి, కిషన్, యోహాన్, రవీందర్, గైని గంగారాం, కృష్ణమూర్తి, శ్రీనివాస్, కిశోర్ పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి



మాక్లూర్ సొసైటీలో జెండా ఎగురవేసిన చైర్మన్ అశోక్.. చింరాజ్‌పల్లి సొసైటీలో..


రాయకూర్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని సొసైటీల చైర్మన్లు, సభ్యులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని గురువారం అఖిల భారత సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని మండలాలు, గ్రామాల్లోని సొసైటీల్లో చైర్మన్లు, సభ్యులు సహకార జెండాలను ఎగురవేసి, వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతులకు పంట రుణాలు ఇవ్వడంతో పాటు సహకార సంఘాలు పలు సేవలందిస్తున్నాయని వారు రైతులకు వివరించారు. సహకార సంఘాల మరింత బలోపేతానికి రైతులు, సభ్యులు సహకరించాలని కోరారు.


సాలూరలో..


జానకంపేటలో..

ఆధ్యాత్మికం..

ఘనంగా భీమన్న దేవుడి ఉత్సవాలు



పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో గురువారం ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో భీమన్న దేవుని ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా కొనసాగియి. ఈసందర్భంగా దేవుడి విగ్రహాలకు ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నేడు స్వామివారి కల్యాణంతోపాటు సత్యనారాయణ స్వామివ్రతం, భక్తులకు అన్నదాన ఉంటుందని నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

అలరించిన సప్తర్షి సంకీర్తనలు



నవీపేట: మండలంలోని యంచ గ్రామంలోగల విఠలేశ్వరాలయంలో గురువారం నిర్వహించిన సప్తర్షి సంకీర్తనలు ఆకట్టుకున్నాయి. గ్రామ శివారులోని పెద్దగుట్టపై స్వయంభూగా వెలసిన పాండురంగ విఠలేశ్వరాయలంలో వీడీసీ ఆధ్వర్యంలో నేడు జాతర నిర్వహించనున్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణస్వామి వ్రతం



బోధన్‌రూరల్: పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాయలంలో గురువారం సామూహిక సత్యనారాయణ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 86 దంపతుల జంటలు వ్రతంలో పాల్గొన్నాయి. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. నేడు ఆలయ ప్రాగంణంలో లక్ష దీపార్చన నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రవీందర్, ప్రధానార్చకులు గణేష్ మహరాజ్ తెలిపారు.

వైభవంగా లక్ష్మీనారాయణ కల్యాణోత్సవం

రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గురువారం లక్ష్మీనారాయణ సహిత ధాత్రి దేవత కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముగిసిన మృత్యుంజయ హోమం



బాల్కొండ: మండల కేంద్రంలో అమృత ధార సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా రుద్ర యాగం, కోటి మృత్యుంజయ హోమం గురువారం రాత్రికి ముగిసింది. ఈసందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా విగ్రహాల శోభాయాత్ర



కోటగిరి (రుద్రూర్): మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి, సాయిబాబా ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం విగ్రహాల శోభాయాత్ర వైభవంగా కొనసాగింది. కార్యక్రమంలో వివిధ దేవతల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	మట్కా(తెలుగు) -9.40 లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.05 7.35 - క (తెలుగు) -4.20 అమరన్(తెలుగు) - 10.50
స్క్రీన్-2 –	డమ్మీ మూవీస్ -3.00 5.30 8.00 10.30
స్క్రీన్-3 –	కంగువ (తెలుగు)-12.00 3.20 6.40 10.00
స్క్రీన్-4 –	అమరన్(తెలుగు)-11.30 మట్కా(తెలుగు)-3.00,6.25,9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మట్కా (తెలుగు)-10.25,4.35, 10.40 లక్కీ భాస్కర్(తెలుగు)-1.40,7.35
స్క్రీన్-3	అమరన్(తెలుగు)-1.25 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ (తెలుగు)-9.30,12.50, 4.10,7.30,10.50
స్క్రీన్-2	మట్కా(తెలుగు)-12.10,3.35,7.00, 10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 9.50 సింగం అగైన్ (హిందీ)-1.20 లక్కీ భాస్కర్ -4.30,7.45,11.00
స్క్రీన్ -4	భూల్ భులయ్యా (హిందీ)=12.35 క(తెలుగు)-4.00 అమరన్(తెలుగు)-7.15 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్(తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,100	వెండి(కిలో)	93,000
22 క్యారెట్స్	71,132		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800